జమీన్‌రైతు

ESTD. 1930
Regd. No. H NL. 18
సంపుటి: 69 సంచిక 8
26-2-1988
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు — మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

మధ్యంతర ఎన్నికలే గత్యంతరమా?

- ★ అందరిదృష్టి సుప్రీం కోర్టు తీర్పుపైనే!
- ★ శీనయ్య ప్రభంజనం పిల్లగాలైపోయింది!
- ★ కరెంటుకోత— ఖాళీ ఖజానా!

రాష్ట్ర రాజకీయాల భవిష్యత్తు మరొకసారి కోర్టు తీర్పులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుపైని అవినీతి ఆరోపణలను కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు 9 తేది విచారణకు చేపట్టనున్నది. ముఖ్యమంత్రిపై అవినీతి ఆరోపణలను విచారించడానికి హైకోర్టుకు అధికార పరిధి వున్నదా లేదా అనే అంశంపైనే ప్రధానంగా సుప్రీంకోర్టు అభిప్రాయం, ఆదేశం వెల్లడికావలసివుంది. ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు సుప్రీం కోర్టుపై కొండంత ఆశ పెట్టుకొనివున్నారు. హైకోర్టు తీర్పు వల్ల ఆయన ఇప్పటికే నైతిక విలువ కోల్పోయారు. ప్రతిపక్షాలు, రాజీవ్‌గాంధీ వ్యతిరేకులైన కొందరు విఖ్యాత న్యాయవాదుల అండతో ఆయన నిలదొక్కుకున్నప్పటికీ ప్రజలలో ఏర్పడిన అనుమానాలు తొలగిపోలేదు.

ఈ దశలో సుప్రీంకోర్టు తీర్పు తన కనుకూలంగా వెలువడితే ఆయన మళ్లీ ప్రజలలో 'నిష్కళంకుడుగా' ప్రచారం చేసుకునేవీలు కలుగుతుంది. కాంగ్రెస్ దాడులను త్రిప్పికొట్టగలుగుతారు. ఇదే సమయంలో కాంగ్రెస్‌పార్టీ కక్షిదారు కూడా సుప్రీంకోర్టు తీర్పుపైనే వున్నారు. హైకోర్టు అధికార పరిధిని సుప్రీంకోర్టు ధృవీకరిస్తే, ఎన్టీఆర్‌కు గద్దె దిగడం మినహా గత్యంతరం వుండదని వీరి ఆశ. జాతీయ ప్రతిపక్ష నాయకులు, న్యాయవాదులుకూడా సుప్రీంకోర్టు తీర్పును శిరసావహిస్తారని, హైకోర్టు తీర్పువలె దీనిని వారు ధృవీకరించలేరని, పైపెచ్చు ఇదే నాయకులకు ఎన్టీఆర్‌కు రాజీనామా చేయవలసిందిగా సలహా ఇవ్వడం తప్ప గత్యంతరంలేని పరిస్థితి ఏర్పడుతుందని కాంగ్రెస్ వాదుల భావన.

ఈ ఊహాలిట్లా ఒకవైపు సాగుతుంటే, ఇంకొక ప్రక్క హైకోర్టులో పెండింగులో వున్న కేసుకూడా త్వరలో విచారణకు రానున్నది. నరేన్‌రాజు తదితరులు హైకోర్టు ఆదేశానుసారం తమ అఫిడవిట్లను దాఖలు చేస్తున్నారు. ఎన్టీఆర్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలలో ప్రాథమిక సాక్ష్యాధారాలపై హైకోర్టులో విచారణ జరుగనుంది.

* * *



—'ఆంధ్రపత్రిక' (ఫిబ్రవరి 23)



ఈరోజు (26 తేది) జిల్లాలో పర్యటిస్తున్న గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషి

ఒక ప్రభంజనం వలె రాష్ట్ర రాజకీయాలలోకి దూసుకొని వచ్చిన మాజీమంత్రి శ్రీ

—తరువాయి 7 వ పేజీలో

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిపినా రాజీవ్‌కు మెజారిటీ గ్యారంటీ!

[illegible] ప్రచారంలో ఉన్న గ్యాలప్‌పోల్ మన దేశంలో ప్రవేశ పెట్టిన ఘనత 'ఇండియా టుడే' పత్రికది. 1984 లోక్‌సభ ఎన్నికలలో వారు నిర్వహించిన అంచనా పోలింగు అంచనా తప్పలేదు. ప్రధానిగా రాజీవ్ [illegible] నిర్వహించారు.

రాష్ట్రాలు 80 లోక్‌సభ స్థానాలు [illegible] 200 గ్రామాలు పట్టణాలలో, 10 వేల 888 మంది ఓటర్లను ఈ పోలింగ్ కోసం [illegible]. వీరిని ఎంపిక

'ఇండియా టు డే' అంచనా పోలింగ్‌లో వెల్లడైన వాస్తవాలు

గాంధీ పనితీరుపై ప్రజాభిప్రాయం ఎట్లు న్నదీ తెలుసుకోవడానికి ఇండియా టు డే పత్రిక ఆరునెలలకు ఒక అంచనా పోలింగు నిర్వహించే కార్యక్రమం [illegible]. వనిలోపనిగా సమకాలీన రాజకీయాల్లో సంఘటనలన్నింటిపైనా పీఠ ప్రజాభిప్రాయం సేకరిస్తున్నారు. మొదటి ఒపీనియన్ పోల్ గత ఆగస్టులో జరిగింది. [illegible] - ప్రత్యేక ఎన్నికల అంచనా నిపుణుడు ప్రణయరాయ్. గతంలో ని వివిధ ఎన్నికలలో ఓటర్లు ప్రవర్తించిన తీరు ఆధారంగా, కంప్యూటర్ల సహాయంతో 80 స్థానాలు ఎంపిక చేశారు. సమాజంలోని అన్నివర్గాల ఓటర్లు అంచనా పోలింగులో పాల్గొనేటట్లు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. భారతీయ ఓటర్ల మానసిక [illegible] సరిగ్గా అద్దంపట్టేట్లుగా జరిగిన ఈ ఒపీనియన్ పోల్‌లో కొందరికి ఆశ్చర్యం వంటి విషయాలు, ఇంకొందరికి షాకింగ్ [illegible] ఫలితాలు వెలికివచ్చాయి.

ఎన్టీ రామారావు దగ్గరనుంచి, వి పి సింగ్‌నుంచి, [illegible] దేవిలేని ప్రతి పక్ష నాయకులందరూ ఇప్పుడు దేశంలో ప్రచారం చేస్తున్న సింగిల్ పాయింట్ కార్యక్రమం - రాజీవ్ ప్రభావం ప్రజలలో సన్నగిల్లిపోయిందనే. అయితే ఈ అంచనా పోల్‌లో ఓటర్లు నిర్ద్వంద్వంగా, అనుమానానికి ఆస్కారం లేకుండా తేల్చి చెప్పేశారు. రాజీవ్‌గాంధీకి దేశంలో ప్రత్యామ్నాయం లేనేలేదని! ఇప్పటి కిప్పుడు ఎన్నికలు జరిపితే ఓటెవరికి

* 345 సీట్లు గెల్చే అవకాశం
* వి పి సింగ్ ఎవరో 79 శాతంమందికి తెలియనే తెలీదు
* రాజీవ్ పేదవారి ప్రేమికుడని విశ్వసిస్తున్నారు!

వేస్తారని అడిగితే 48 [illegible] కాంగ్రెస్ పేరు చెప్పారు. ఈ అంచనా ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 345 సీట్లు (63.7 శాతం) వచ్చినా ఆశ్చర్యం లేదంటూంది ఇండియా టు డే. గత ఆగస్టులో వారే వేసిన అంచనా 328 సీట్లు. అంటే రోజులు గడిచేకొద్దీ రాజీవ్ ప్రతిష్ట పెరుగుతున్నదనేకదా అర్థం?

ప్రధానిగా రాజీవ్‌గాంధీ ఆశించినదానికంటే మెరుగైన సేవ చేస్తున్నాడని 38 శాతం మంది మెచ్చుకున్నారు. ఆశించినట్లే వున్నాడని 32 మంది అంటే, నిరాశ కల్గించాడని మరొక 32 మంది నాలుక చప్పరించారు.

వి పి సింగ్‌వంటి నాయకుల కలలన్నీ కల్లలుగా మిగిలిపోతాయనే వాస్తవాన్ని ఈ ఒపీనియన్ పోల్ స్పష్టంగా చెప్పింది. దేశంలో 79 శాతం మందికి అసలు జన మోర్చా అంటే ఏమిటోకూడా తెలియదట. ఫెయిర్‌ఫాక్స్ పేరు విననివారిశాతం 81; వి పి సింగ్ రాజీవ్‌లలో ఎవరు ప్రధాని కావాలనుకుంటున్నారంటే 68 శాతం మంది రాజీవ్‌కే ఓటు వేశారు. రామకృష్ణ హెగ్డే (18 శాతం), జ్యోతిబసు (26 శాతం) లు కూడా రాజీవ్ సమీపానికి రాలేకపోయారు. వి పి సింగ్ కంటే రాజీవ్‌గాంధీయే నిజాయితీ పరుడని 62 శాతం మంది స్పష్టపరిస్తే; వి పి సింగ్ ధనికుల తొత్తు అని ఉత్తర భారతంలోనే అధిక సంఖ్యాకులు భావిస్తున్నారు. రాజీవ్ విధానాలు పేదలకు లాభం చేస్తున్నాయని 70 శాతం ఓటర్లు నమ్ముతున్నారు.

శ్రీలంకవంటి సమస్యల విషయంలో రాజీవ్ నిర్ణయాలను మెజారిటీ ఓటర్లు (72 శాతం) బలపరిచారు. తమిళనాడులోనే 78 శాతంమంది రాజీవ్‌ను మెచ్చుకున్నారు.

—తరువ 10వ పేజీలో

పినాకినీ తీరం

"దూరదర్శిని"లో రాజకీయాలు?

నెల్లూరులో [illegible] 56 ఏడి [illegible] (ఇది [illegible] సమయానికి [illegible] తెలియదు) ప్రారంభం కానున్న [illegible] దూరవాణి కార్యక్రమం రాజకీయ రంగు సంతరించుకుంటున్నదా? రాజకీయ రంగు అనవసరమైనా [illegible], కాంగ్రెస్‌లోని ఒకవర్గం దాన్ని తమ ప్రాబల్యానికి ఉపయోగించుకోడానికి ప్రయత్నిస్తున్నదా? తమిళనాడు గవర్నరుగా 17 తేది ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ పి. సి. అలెగ్జాండర్ ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపబోతున్నారనితెలిసి ఈవిధంగా అభిప్రాయపడవలసి వస్తున్నది

ఈ ప్రదర్శనానికి సంబంధించి స్థానికంగా ఒకకమిటీ ఏర్పాటుచేయబడింది. ఆ కమిటీసమావేశం అమధ్య జరిగింది. అప్పటికి డాక్టర్ అలెగ్జాండర్ లండన్ నుండి రాలేదు: తమిళనాడు గవర్నరుగా ఎప్పుడు పదవీస్వీకారం చేసేదికూడా తెలియదు. అప్పుడనుకున్నది మన గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్‌జోషి ప్రారంభోత్సవం జరుపుతారని. ఇప్పుడు ఆకార్యక్రమాన్ని ఎవరు మార్చారో, ఎప్పుడు మార్చారో, ఎందుకుమార్చారో తెలియదు. మన గవర్నరుగారే ఆ గవర్నరుగారిని ఆహ్వానించారా? లేక ఈ కమిటీవారే పిలిచారా? తెలియదు. కమిటీలో మార్పుకాని అటు వంటి నిర్ణయం [illegible] జరగలేదు. అసలు కమిటీ సమావేశమంటూ మళ్ళీ జరగలేదు. అందువల్ల [illegible] రంగులోకొచ్చి, ఇద్దరు ముగ్గురువ్యక్తులు సర్వాధికారాలతో వ్యవహరిస్తున్నారేమోననిపిస్తుంది. ఇటువంటి స్వల్పవిషయాలను పట్టించుకోవడం విశాల హృదయులైన డాక్టర్ [illegible] గోపాలరెడ్డిగారు ఈ కమిటీకి అధ్యక్షుడు కావడం, వీరి స్వభావం అర్థంకాకుండా పోతున్నది. కాకపోయినా మంచి కార్యక్రమం; ముఖ్యవిషయాలు కమిటీకి తెల్పడం పద్ధతనీ నిర్వాహకులు అనుకోవాలిగాని, సభ్యులు ఆక్షేపించడం ఏమి బాగుంటుంది?

స్థానికంగా వినబడడం అలెగ్జాండరును ఆహ్వానించాలనే తలంపు హైదరాబాదులో కలిగిందికాదని, కమిటీ అధ్యక్షునికిగాని మరొకరికిగాని వచ్చిందికాదని, తనకు ఆయనతో వున్న పూర్వ పరిచయాన్ని పురస్కరించుకొని అది అనం సంజీవరెడ్డిగారి రాజకీయమేధకు పట్టిన ఆలోచన అని నెల్లూరు రాజకీయ వర్గాలలో వినబడింది. లేకుంటే ముందు అపాయింటుమెంటు గిపాయింటు మాటు ఏమీలేకుండా వున్నపళంగా నలుగురు కారులో హుటాహుటి మద్రాసుకు ప్రయాణంకట్టి అలెగ్జాండరుగారిని ఒప్పించుకొని రాగలిగివుంటారా? బహుశా మన గవర్నరు కార్యదర్శిగారి అనుమతి తీసుకుంటే తీసుకొని వుండవచ్చు. అలెగ్జాండరునేకాదు, ఇంకా కొందరు కేంద్రమంత్రు

—తరువ 10 వ పేజీలో

జమీన్ రైతు

ప్రజల నెత్తిన బండ!

రైలు, టెలిఫోను, పోస్టల్ ఛార్జీలు పెంచటంద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజలనెత్తిన బండవేసింది. పెంచిన రేట్లను బట్టి రైల్వేల ద్వారా 622కోట్లు, టెలికమ్యూనికేషన్స్-పోస్టల్ రేట్లు పెంపకంద్వారా 549 కోట్లు- మొత్తం 1171 కోట్ల రూపాయలు అదనంగా ప్రజలు ఏప్రెల్ ఒకటోతేదీనుండి సమర్పించుకోవలసివుంటుంది. అసలుబడ్జెటు ఇంకారాలేదు- దాని వడ్డింపులు ఎంతగా వుంటాయో వూహించ లేము.

రైల్వేమంత్రి మాధవరావు సింధియా మహారాజా రైల్వే వినియోగదార్లలో ఏవర్గాన్నీ వదలిపెట్టలేదు. రవాణా, పార్శిలు లగేజి ఛార్జీలమీదనే 264 కోట్ల రూపాయలు అదనపు ఆదాయం వచ్చేటట్లు రేట్లు పెంచారు. అందే ఎరువులు, చక్కెర, ధాన్యం, పశుగ్రాసంవంటి కొన్ని వస్తువులు మినహా, తక్కిన జీవితావసర వస్తువుల ధరలన్నీ నిప్పులేకుండానే మండిపోబోతాయి. ప్రయాణీకులకు సంబంధించి ప్లాట్ ఫారం టికెట్ మొదలు ఫస్ట్‌క్లాస్ టిక్కెట్ వరకు ఏవ్వరినీ వదలిపెట్ట లేదు; ఏర్‌కండిషన్ పెట్టెలలో ప్రయాణించే సంపన్నుల సంగతి పోనివ్వండి, రెండవతరగతి సామాన్యుణ్ణికూడా వదలిపెట్టలేదు. అన్నిరకాల ప్రయాణీకుల పైననే 368 కోట్ల అదనపుభారం పడుతుంది.

సిబ్బంది వేతనాలు పెరుగుతున్నాయి; నిర్వాహణ ఖర్చులు ఎక్కువవుతున్నాయి; కొత్తకొత్త రైళ్ళు, కొత్తకొత్త లైన్లు వస్తున్నాయి; పూర్వంతో పోలిస్తే రైలు ప్రయాణం కాస్త సుఖవంతంగానే వుంది; రైలుఛార్జీలు బస్సు ఛార్జీల కంటే తక్కువగానే వున్నాయి. కాని రైళ్ళలో పరిశుభ్రత పెరగలేదు; ఆరువైన తిండి, నోట్లో పోసుకో దగిన కాఫీ టీ నీళ్ళు టిఫిను దొరకడంలేదు; రిజర్వేషన్లకు సంబంధించి అవినీతి అట్లనేవుంది. ఈ విషయాల్లో ఎటువంటి మార్పు రావడంలేదు. దుబారాలను, అవినీతిని అరికట్టి, రెండవ తరగతి రైలు పెట్టెలలో సీట్లకు మెత్తలు అమర్చి పన్నులు కాస్త పెంచినా ఒకరకం. మార్పు చూపకుండా ఛార్జీలను పెంచి ప్రజల చెవులు పిండితే అసంతృప్తి కలుగుతుంది

టెలిఫోను ఛార్జీల పెంపకంచూస్తే హడలెత్తి పోతున్నది. టెలిఫోను పెట్టుకోవడం, ఎస్. టి. డి. వుంచుకోవడం, ట్రంక్‌కాల్స్‌లో మాట్లాడడం ఇకముందు ఒక నేరమా అనిపిస్తుంది; ఈ సౌకర్యం సామాన్యప్రజల పరిధినుండి తప్పించివేయబడడం ప్రభుత్వ వుద్దేశ్యమా అనిపిస్తుంది. టెలిఫోను రెంట్ మొదలుకొని లోకల్‌కాల్ ఛార్జీల వరకు పెంచివేశారు. అట్లనే కవరు, ఇన్‌లాండు లెటరు, ఎం. ఓ., రిజిస్ట్రేషను... ఒకటేమిటి అన్ని ఛార్జీలు పెంచివేయబడ్డాయి.

టెలిఫోను సర్వీస్‌మరీ అధ్వాన్నంగా వుంది; పోస్టల్‌శాఖలో బేజవాబుదారీతనం పెరిగిపోతున్నది. వీటిని చక్కబరచి, వాటిసేవలను సమర్థవంతం చేయకుండా ఛార్జీలను పెంచుకుంటూ పోవడం ఏమి న్యాయం? ఎంతవరకు భావ్యం?

కేంద్రబడ్జెటు పన్నులింకరాబోతాయి; రాష్ట్ర ప్రభుత్వమూ చెప్పకుండా వాయిదాలు వాయిదాలుగా వడ్డించబోతుంది. అన్నికలసి సామాన్యుని బ్రతుకును దుర్భరంగావిస్తాయి; రూపాయికి విలువ తగ్గించి వేస్తాయి!

సాగరుమాత ఉత్సవం

నాగార్జున సాగర్ పడిపై వున్న సాగరుమాత మందిరములో ఈ నెల 28, 29, మార్చి 1 తేదులలో ఉత్సవములో పాల్గొని, మాత దర్శనలాభ్యంలో తరించండి.

1-3-88 తేది తేరు

ధర్మకర్త-సరమాల ప్రకాశం

జమీన్ రైతు

26-2-1988

హరిపుర కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాస్

హరిపుర కాంగ్రెస్‌లో నూతన రాష్ట్రపతి (కాంగ్రెస్ అధ్యక్షుడు) గా సుభాసచంద్రబోస్ ఎన్నికైరి. విరమించిన కాంగ్రెస్ అధ్యక్షుడు జవహర్‌లాల్ నెహ్రూ.

"బోస్ ఎనిమిది మారులు అరెస్టు చేయబడిరి. 18 సంవత్సరాలలో రెండు భాగాలు పైగా ప్రవాసంలోనే కాలం గడపిరి. దేశమాతకై తన ఆరోగ్యాన్ని బలిగా ఇచ్చిరి."

నెల్లూరు మునిసిపల్ చెయిర్మన్లు

(విమర్శకుడు)

సౌతు ప్రెసిడెంటు

పెళ్లేటివాడు సౌతుబోర్డు ప్రెసిడెంటు గిరికి రాజీనామా పెడదారని ఒల్లమాడు మసీదువద్ద దూమదు. బీహారు. సంగారా॥ మంత్రులమాదిరి వీరికేమి ప్రతిష్టంభన ఏర్పడ్డది రాజీనామా పెట్టడానికని స్వార్థంగా అందరికి అభిమానపర్చ, కాని లోగుట్టు పెరుమాళ్ళకెరుక. అన్నీ బిక్కవాడులే, అన్నీ మునక్కంపలే,

నార్తుబోర్డు

కాదరింరవ మెంబరు మొగలవ మందే విశ్వాస రాహిత్యం పెట్టరాదా గోయింద్యమీద అంటున్నది ఒక పత్రికాధారం. మొగలనమొండే బస్టట పాస్‌చేయించుకోరాదాఅని నేనుగూడా అంటాను.

50 ఏళ్ల క్రితం ఈ వారం

పార్టీని సమర్థతతో నడపటానికి నాయకుడు లేనప్పుడు ఇలాంటి దిక్కులొస్తవి. నాల్గునాళ్ల అలస్యం కానీ చూద్దాం.

గవర్నరు రాక

స్థానికపత్రికలు ప్రకటించకూడదు

గవర్నరుగారు నెల్లూరు విచ్చేసిన సందర్భమున యల్. పి. హాలులో యివ్వబడిన పల్లీరు సన్మానమునకు కారానేషన్ క్లాక్ టవరు శంకుస్థాపనకు అహ్వానములు స్థానిక పత్రికలకివ్వ లేక వంపనందులకుగాను స్థానిక పత్రికలలో గవర్నరుగారి నెల్లూరికి రాక సందర్భమును గురించి ఏ విధమైన వార్తలు ప్రచురించకూడదని నెల్లూరు జిల్లా జర్నలిస్టుల అసోసియేషను ఎగ్జిక్యూటివ్ కమిటీవారు 24-2-1938 న తీర్మానించిరి.

టాకీ వార్తలు

గృహలక్ష్మి

పుట్టబోయే బిడ్డలకుగూడ జాతకాలు వ్రాస్తారు మనవాడు. గృహలక్ష్మినిగూర్చి వారినడిగితే అదృష్టాన్ని గూర్చి తెలుపకపోయినా అధిక్యాన్ని గూర్చి క్రొత్త బోకడలున్నవని చెప్పి వేస్తున్నారు. ఇంతకూ పరోమానం: ప్రవసంనే లో రేపో ఎందుకీ ఆలోచన.

○ ○ ○

సారథీ ఫిలిమ్సువారి "మాలపిల్ల" ఫిబ్రవరి 27 వతేది ఆదివారం పగలు 11-14గం॥కు శుభలగ్నంలో కుదికాలు పెట్టబోతున్నది. శుభాశీస్సులకు పెద్దలనంతా అహ్వానిందారు ఆపె పుట్టింటి వారు.

-చిత్రగుప్తుడు.

కత్తులతోగాక పూల తావులతో ప్రత్యర్థులను చిత్తుచేసే ప్రజ్ఞాశాలి శీనయ్య!

మొన్న 19 తేది జమీన్ రైతులో బుచ్చి నుండి కె. శ్రీ నివాసులురెడ్డి "ఎన్నిబిరుదులు శీనయ్యా" అని ఎత్తిపొడిచాడు. ఇది మిడి మిడి జ్ఞానంతో చేసిన విమర్శేగాని సద్విమర్శకాదు. ప్రజాభిమానంతో ప్రజాజీవనంలో అంతర్భాగంగా ప్రవించే సమ్మోహనశక్తి శీనయ్య. ఆయన రాజకీయ దారుర్యానికి దిక్షలకు నిన్న మొన్నటిదాకా జిల్లాలో నిర్వహించిన రాజకీయ చదరంగాలు. కత్తులతో గాక మెత్తని పూలతావులతో ప్రత్యర్థులను చిత్తుచేయగల సమర్థుడు శీనయ్య. అంతటి ప్రజ్ఞాపాటవాలు కల్గిన జిల్లానాయకులు ఇంకెవరున్నారు.

నెల్లూరు —వేల్పుల కామయ్య

జనవాణి

ఇంత మంచి ప్రసంగం ఇటీవల వినలేదు

కవిత్రయ జయంతుల సభలో శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి ప్రసంగం ప్రశంసనీయంగా వుంది. మొత్తం సభికులు చెవులప్పగించి విన్నారు. తిక్కన కవితా ప్రతిభపై వెంకురెడ్డి చాలా చక్కటి విశ్లేషణే చేశారు. అయన స్పృశించిన కవితాంశం విస్తారమైనది; ప్రస్తావించిన పద్యాలు అసంఖ్యాకమైనవి. వెంకురెడ్డి తన అమోఘ ఉపన్యాస కళద్వారా మమ్మందర్నీ అశ్చర్యచకితులను చేశారు. తిక్కనపై మా అందరిలో అభిమానాన్ని ఇనుమడింప జేశారు. ఇటీవల కాలంలో ఇంత మంచి సాహిత్య ప్రసంగం వినలేదు మనం. వెంకురెడ్డి ఈ విశేష ప్రతిభా పాటవాలను కలకాలం నిలుపుకోవాలని అశీర్వదిస్తున్నాను.

నెల్లూరు. —ఎం. ఎస్. కృష్ణమూర్తి

★

హాస్టలుసీట్లను ప్రకటించలేదు

విద్యాసంవత్సరం పూర్తి కావస్తున్నా ఇప్పటికీ హాస్టలు సీట్లను ప్రకటించకుండా విద్యార్థులతో చెలగాటం అడుకుంటున్నారు. హాస్టలు సీటు వస్తుందని ఎదురు చూస్తున్న పేదవిద్యార్థులకు దిక్కు తోచటం లేదు. ఇప్పటికైనా హాస్టలు సీట్లుప్రకటించండి.

బుచ్చి -కొప్పు రిజనార్దన్

టీచరును కొట్టారు

పిల్లకూరు మండలం అంకుల పాటూరులో ఓటర్లజాబితాలురాసుకుంటున్న ప్రత్యేకోపాధ్యాయుడు ఎస్. శ్రీనివాసులురెడ్డిని కొందరు గ్రామస్తులు చావగొట్టారు. తమ కనుకూలంగా పని చెయ్యమని గ్రామస్తుల ఒత్తిడి; అయ్యవారు ఒప్పుకోలేదు. దాంతో దెబ్బ చేసుకున్నారు. దోషులను శిక్షించి, ఉపాధ్యాయులకు రక్షణకల్పించండి.

నెల్లూరు -కె. వెంకటేశ్వర్లు

అధ్యక్షుడు

స్పెషల్ టీచర్ల సంఘం

ఇరవయ్యేళ్ల తర్వాత నీటి సమస్యకు నేడే జాగ్రత్తలు!

నెల్లూరు పట్టణంలో రానున్న ఆదే నీటి సమస్యకు ప్రధాన కారణం, పెన్నా నదిలో ప్రవాహం తగ్గిపోవడమే. నీటి ప్రవాహం తగ్గిపోతూ వస్తున్న పైపులు పగిలిపోతున్నా: ప్రభుత్వానికి పెన్నా పెద్ద తిప్పి ... అని నాయకులు చెయ్యాల్సివచ్చినా: క్రింది స్థాయి కూడా ఇబ్బందిపోయినా కారణం వారి చూపకపోవడమే

నెల్లూరు సంగతులు

భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకపోవడమే.

ఈ గణాంకాలను బట్టి పునరావృతం కాకుండా, మునిసిపల్ కమీషనర్ శ్రీ టి. రమేష్ రెడ్డి మంచినీళ్ళ సమస్య పరిష్కారం వైపు దృష్టి పెట్టారు. ఇప్పటి నెల్లూరు జనాభా 3 లక్షలకు మించదనుకుంటే రోజుకు 90లక్షం గ్యాలన్ల మంచినీళ్లు కావాలి. అంటే పెన్నా నది సమ్మర్ స్టోరేజి ట్యాంక్ సామర్థ్యం 50 లక్షం గ్యాలన్లే. అంటే అవసరానికి, లభ్యతకు మధ్య తేడా సగానికి సగం వుంటున్నమాట. మరొక ఇరవయ్యేళ్ళకు, 2011 లో టౌన్ జనాభా 5 లక్షలు దాటుతుందని అంచనా. ఆరోజు నీటి అవసరం కోటి 50 లక్షం గ్యాలన్లు.

అవసరం రెండు పదేళ్ల తర్వాతనైనా, దానికిప్పుడే ఏర్పాటు చేసి ప్రభుత్వానికి పంపించారు. అందుకే కండలేరు రిజర్వాయర్ నుంచి నీళ్ళు తెప్పించడానికి రమేష్ రెడ్డి ఒక పథకం సిద్ధం చేసి, ప్రభుత్వం ముందుంచారు. దీనికోసం 28 కి. మీ. కాలువ, 13 కి. మీ. పైపులైను వేయాల్సివుంది. ఈ పథకానికి 11 కోట్లు ఖర్చవుతుందట. ఇప్పటినుంచే పని ప్రారంభిస్తేనే పూర్తి కావడానికి అది.

ఈలోగా 17 పబ్లిక్ పంపింగ్ స్కీముల ద్వారా 40 లక్షల గ్యాలన్ల నీరు ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాటిలో 13 స్కీములు పూర్తయిపోయాయట. మిగతావి అంటాలపడితే ఏమి, ఈ వేసవిలో నెల్లూరు పౌరులకు నీటి కటకట అనేదే లేకుండా చేస్తామని హామీ ఇస్తున్నారు రమేష్ రెడ్డి. పై పెచ్చు 3 వేల ఇళ్ళకు కొత్తగా కొళాయి కనెక్షన్లు కూడా ఇస్తామంటున్నారు.

మాటల గ్యారంటీ ఆచరణలో రుజువైతేనే పౌరుల మెప్పు పొందేది.

మునుస్వామినాయుడు సంస్మరణ

స్వర్గీయ గూడూరు మునుస్వామినాయుడు దశమవర్థంతి ఇటీవల నెల్లూరు మహిళా గ్రంథాలయంలో జరిగింది

—కొరవ 8 వ పేజీలో

ఎవరు బాధ్యులు?





శ్రీకాంత్

ఉద్యోగంలో చేరిన ఐదేళ్ళలో ఒక్క రోజుకూడా ఆఫీసుకి సెలవుపెట్టి ఎరుగడు ఆనందరావు. ఇంటిదన్నా గుడిపరిలం అనేసామెత అతని జీవితానికి సరిగ్గా అతికిపోతుంది. ఇంట్లో అనారోగ్యపుతల్లీ, ఎనిమిదో తరగతితో చదువాపేసి తల్లికి తోడుగావుంటున్న పక్షెనిమిదేళ్ళ చెల్లెలూ, పదోతరగతి చదువుకుంటున్న తమ్ముడూ ఆనందరావు సంపాదనమీద ఆధారపడి వుంటున్నారు. ఆనందరావు మొదట తాలూకాఫీసులో పనిచేసేవాడు. మండల రాజ్యం వచ్చాక బస్తీనుంచి పల్లెలాటి ఒక చిన్న బస్తీకి మారాడు.

మూడేళ్ళనుండీ దాదాపు మంచంమీదే గడుపుతున్న తల్లికి బ్రతుకంటే రోసిపోయింది. ఎప్పుడు తీసుకుంటావుతండ్రి అని గుర్తొచ్చిన దేవుళ్ళకంతా మొక్కుతుంటోంది. చనిపోయేలోగా కూతురు దేవకికి ఆ మూడుముళ్ళూ వేయించేసి పోవాలని ఆమె ఆశ.

"ఒరే ఆనందా, యీ ఏడైనా దేవకి నొక అయ్యచేతిలో పెట్టడానికి చూడరా।"

ఇది కథ కాదు!

అని ఆమె కొడుకుని తొందరపెట్టడం మొదలెట్టింది. ఆనందరావు జీతం నెల ముప్పై రోజులకీ చాలక నానాయాతనపడుతున్నా, చెల్లెల్ని ఒకింటిదాన్ని చెయ్యాలన్న తపన అతనికీ లేకపోలేదు.

తనకి దూరపుబంధువు ఒకతను ప్రైవేటుగా పనిచేస్తున్నారు. అతన్ని కలిసి పిల్లనిచ్చి పెళ్లి చేయటం సముచితమని సంబంధం తెచ్చారు. అతని ఇంటివారు ఒప్పుకుంటే పెళ్లి ఖర్చులూ, కట్నమూ, బంగారం వంటి సమస్యలే. ప్రావిడెంట్ ఫండ్ అడ్వాన్సూ, కరెంటు అప్పులూ కలిసి పదిహేను వేల వరకు జనవరిలో పెళ్లి చేయడానికి ప్లాను వేసుకున్నాడు ఆనందరావు. మగపెళ్ళివారితో మాట్లాడి జనవరిలో పెళ్ళికి ముహూర్తం పెట్టుకున్నారు. మూడునెలల క్రితమే.

చిన్నాళ్లైనా వాడైనా, పరాయివాడైనా అష్టకష్టాలుపడి ఎలాగో ఆయుధసేవలం నిలిపి ఆమ చేసుకున్నందుకు ఆనందరావు ఎంతో సంతోషించారు. ఒక అక్కరకు వచ్చింది గదా అని.

సంబంధం కుదరగంతో తల్లి ఎంతో సంతోషించింది. ఈ బరువు కాస్తా దించుకుంటే ఇక వచ్చేయేడు తనూ ఒక ఇంటివాడు కావచ్చు అనుకున్నాడు ఆనందరావు.

ఏ ముహూర్తాన ఆనందరావుకి ఆ పేరు పెట్టారోగానీ, అది అతనికంత అచ్చిరాలేదనే చెప్పాలి. ఇంటర్ మంచిమార్కులతో పాసైనా, డిగ్రీలో చేరదామనుకుంటే తండ్రి పోయాడు అకస్మాత్తుగా. ఆయన చేసిన అప్పులు తీర్చడానికి ఉన్న చిన్న కొంపను అమ్ముకోవాల్సి వచ్చింది, ఎల్ డి సి ఉద్యోగం దొరకడానికి రెండేళ్లు పట్టింది. అప్పటి వరకూ తల్లీ, చెల్లెలూ యిద్దరూ కూలీ నాలికి వెళ్ళక తప్పలేదు. ఉద్యోగం దొరికాక తల్లికి జబ్బుచేసింది. ఇలా ఎప్పటి కప్పుడు ఏదో ఒక కష్టం వస్తూనే ఉంది ఆనందరావుకి. ఎలాగో నెట్టుకొచ్చారు రోజుల్ని.

కట్నం ఇస్తామనిచెప్పిన గడువు దగ్గర పడింది. చెల్లెలు పెళ్ళికని పెట్టిన ప్రావిడెంట్ ఫండ్ లోను శాంక్షనకాక ట్రెజరీలోనే వుండిపోయింది. గవర్నమెంటు ఇచ్చిన ఆర్డర్స్ మేరకి జీతాలివ్వ ఎలాటి

—కొరవ 10 వ పేజీలో

లక్షల్లో దగా జరిగేచోట కళ్లు మూసుకుంటారు-
వందల్లో తప్పు కన్పడితే వీరంగాలాడుతారు!

బంగారంగళ్ల పన్ను దగాకు అధికార్ల అండే శ్రీరామరక్ష!

చిన్నచిన్న వ్యాపారస్తుల విషయంలో వాణిజ్యపన్నుల శాఖాధికారులు తోడేళ్ళ వంటివారు. జలగల్లాగపట్టి, రక్తం పీల్చడం నేర్చిన కఠినాత్ములు. వందో, రెండు వందలో పన్ను ఎగవేసిన సంఘటన దృష్టికివస్తే పీక నరమాంసం నోట చిక్కించుకున్న పులుల్లా వీరంగాలు చేస్తారు. అటువంటి బక్క ప్రాణులను హింసించి, కేసులు వ్రాసి, తమ లక్ష్యాలు పూర్తి చేసుకుని ప్రభుత్వం మెప్పు పొందుతారు.

కాని ఇదే ప్రబుద్ధులు పెద్ద వ్యాపారస్తుల ముంగిట్లో పిల్లుల్లా అణిగిమణిగి వుంటారు. లక్షలకు లక్షల పన్ను ప్రభుత్వ ఖజానాకు చేరకుండా వ్యాపారస్తుల గల్లా పెట్టెల్లోకి చేరిపోతుంటే పరమానందంగా చూస్తూ వినోదిస్తారు. అక్కడ నోరెత్తలేరు, తప్పులేవీ వెదకరు.

వాణిజ్యపన్నులశాఖను ఇట్లా హోల్సేల్గా తొక్కిన కొనుగోలుచేసిన వ్యాపారస్తులలో బంగారు అంగళ్ళ యజమానులు ప్రథములని ప్రతీతి. నెల్లూరు టౌనులోనే రోజుకి కనీసం కోటి రూపాయల విలువైన బంగారు అమ్మకం, కొనుగోళ్లు జరుగుతాయని అంచనా. అందరి మాదిరే వీరూ అమ్మకం పన్ను కట్టితీరాలి. వ్యాపారులందరూ చట్టంప్రకారం పన్ను కడితే రోజుకు రెండుమూడు లక్షలైనా వసూలుకావాలి. అయితే నెల్లూరుటౌనులో ఏ ఒక్క బంగారు వ్యాపారీ నిబంధనల ప్రకారం చెల్లించవలసిన పన్నులో రెండు, మూడు శాతంకూడా కట్టడం లేదనడం అతిశయోక్తి కాని వాస్తవం.

ప్రభుత్వశాఖల పనితీరు-3

బంగారు వ్యాపారస్తులందరూ తాము బంగారుకొని అమ్ముతున్నట్లు పొరపాటున కూడా లెక్కలు చూపరు. అమ్మకాలు లక్షల్లో జరిపినా, వందల మొత్తాలకుకూడా బిల్లులుండవు. అంతా చిత్తుకాగితాలపైనే, లెక్కల్లోనైతే 'బంగారుపని' చేసినట్లు మాత్రమే చూపుతారు. కొనుగోలు దారే బంగారుతెచ్చి ఇస్తే, తాము కూలీ పని చేసున్నట్లు వీరు లెక్కల్లో చూపే పద్ధతి.

ఇంతకంటే దగా, ఇంతకంటే మోసం

—కొరవ 8 వ పేజీలో

పార్టీరహితమని పేరుపెట్టినా ప్రతిపల్లెలో పుండు పెడుతున్నారు!

పంచాయతీ ఎన్నికల కార్యక్రమం ప్రారంభమైంది. [illegible] ఎన్నికల తేదీలను [illegible] ప్రకటించడం జరిగింది. మార్చి 8 తేదీ గూడూరు, 10 తేదీ నెల్లూరు, 12 తేదీ కావలి డివిజన్లలోని పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయి. అంటే మూడు విడతలుగా జరుగబోతున్నాయి.

జిల్లాలో మొత్తం 942 పంచాయతీలున్నాయి. వీటిలో మేజరు పంచాయతీలు 46. మేజరు పంచాయతీలలో వెంకటగిరి; మైనర్ పంచాయతీలలో [illegible], [illegible], [illegible]పేట, అమ్మవారిపేటలకు అన్నిటితోబాటు ఎన్నికలు జరగడంలేదు. [illegible] వెంకటగిరి మునిసిపాలిటీగా చేసే ప్రతిపాదన వున్నట్లుంది. మునిసిపాలిటీలో ఏమి మాధుర్యమున్నదని ఆ పౌరులు అనుకుంటున్నారో యేమోకాని, పన్నుల భారం, సౌకర్యాలు తీసికట్టుతప్ప మరే ప్రయోజనమూ వుండదు. కోరా కావాలనుకుంటే మునిసిపాలిటీని కోరవచ్చు; పన్నుల బరువు, అధికార్ల బాధ లేకుండా వుండాలంటే పల్లెలు మేలు. పేరుగొప్ప వూరు దిబ్బ అన్నట్లు వెంకటగిరి పంచాయతీ అయినా, అనాదిగా అది టౌనుగానే వ్యవహరింపబడుతున్నది. టవున్ అనుకుంటే రాజా గారికి [illegible] అర్హత [illegible] పెట్టుకోవడం [illegible]. [illegible] [illegible] అందు [illegible] మునిసిపాలిటీగా [illegible] ఆ [illegible] [illegible] తెలియదు!

పంచాయితీ ఎన్నికల ప్రివ్యూ

జిల్లాలో మొత్తం హరిజనులకు, గిరిజనులకు 187 పంచాయతీలు రిజర్వు చేయబడ్డాయి. నెల్లూరు డివిజన్‌లో ఎస్. సి. లకు 42; ఎస్. టి. లకు 4; కావలి డివిజన్‌లో ఎస్. సి. లకు 45, ఎస్. టి. లకు 8; గూడూరు డివిజన్‌లో ఎస్. సి. లకు 66, ఎస్. టి. లకు 14 కేటాయించబడ్డాయి.

[illegible] ఎన్నికలకు ముందు రామారావుగారు ఆరుబయట వైకుంఠం చూపిన [illegible] బడుగు వర్గాలకు [illegible] [illegible] [illegible] వీటిలో [illegible] రిజర్వేషన్ చేయబోవడం [illegible]. పార్టీలో వారికి రిజర్వేషన్ [illegible] [illegible] కొత్తగా ప్రవేశపెట్టే పని మేమీకాదు, అనాదిగా వున్నదే.

పంచాయతీ ఎన్నికలు పార్టీరహితంగా జరుగుతాయని ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. చాలా సంతోషించాము. కాని అది కార్యరూపంలో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పంచాయతీ [illegible]

—కొరవ 12 వ పేజీలో

కావలి ఆస్పత్రిలో బాలికచావు-డాక్టర్‌పై విద్యార్థుల ఆగ్రహం!

కావలి ప్రభుత్వాస్పత్రిలో [illegible] తేదీ వరలక్ష్మి అనేబాలిక [illegible] మృతి చెందిన సంఘటన [illegible]. 7 తేదీ సాయంత్రం [illegible] ఎదుట జాతీయ రహదారిపై [illegible] ఆ బాలికను గుద్దింది. సమీపంలోవున్న కొందరు విద్యార్థులు ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆ సమయంలో ఆ పాప స్పృహలో వుండిందట. బాగానే మాట్లాడుతుండిందట. అయితే ఆస్పత్రిలో చేర్చిన తర్వాత రెండుగంటలపాటు ఆ పాప ముఖం చూసిన నాథు లేరని, వైద్య సహాయం అందక ప్రాణాలు విడిచిందని పి. డి. యస్. యు. కు చెందిన విద్యార్థులు కొందరు ఆరోపిస్తున్నారు.

పాప ఆస్పత్రికి పోయినవెంటనే డ్యూటీ డాక్టర్ శ్రీ భాస్కరయ్యకు విషయంచెప్పారట. అయితే ఆయన వస్తాను, వస్తాను అంటూనే రెండుగంటల పాటు గడిపారట. చివరికి ఆయన వచ్చేసరికి పాప ప్రాణమే పోయిందట. పి.డి.యస్.యు. సంస్థ ఈ సంఘటనపై పెద్ద ఆందోళనే లేవదీస్తున్నది. [illegible] విడిచి పెట్టాల [illegible] డాక్టర్ [illegible] [illegible] [illegible].

అయితే, [illegible] ప్రతి [illegible] ఆస్పత్రిని సమర్థిస్తున్నట్లున్నది. పి.డి.యస్.యు. నిరాధారంగా [illegible] డాక్టర్ పేరును [illegible], [illegible] డాక్టర్ల [illegible] ప్రస్తావించి, ప్రైవేటు ప్రాక్టీసు [illegible] [illegible] ఈ నిందా ప్రచారం జరుగుతున్నదని [illegible] కావలి శాఖాధ్యక్షుడు శ్రీ పి. వెంకటేశ్వరరావు ప్రత్యారోపణ చేస్తున్నారు.

డాక్టర్ భాస్కరయ్య కథనం [illegible] వాదం ప్రకారం, వరలక్ష్మిని ఆస్పత్రిలో చేర్పించిన 10 నిముషాలలో వైద్య సహాయం అందచేశామని, భాస్కరయ్యగారు

—కొరవ 7 వ పేజీలో

జిల్లావార్తలు

రిజర్వుడు పంచాయతీలు

షెడ్యూల్డు కులాలకు రిజర్వుచేసిన పంచాయితీలను మండలాల వారీగా ఇస్తున్నాము.

కావలి డివిజన్

సీతారామపురం: మారంరెడ్డిపల్లి, నెమళ్లదిన్నె. ఉదయగిరి: కొండాయపాళెం, గండిపాళెం. వరికుంటపాడు: తూర్పు దిన్నంపల్లి, వరికుంటపాడు, తూర్పు రొంపిదొడ్ల. దుత్తలూరు: తెల్లపాడు, తెల్లదిన్నె, మర్రిపాడు: దాగోలు, చుంచులూరు, కేతుగుంట, మర్రిపాడు. వింజమూరు: రావిపాడు, ఊటుకూరు. కలిగిరి: పోలంపాడు, పెద్దకోట, కృష్ణారెడ్డిపాళెం. కొండాపురం: నేకునాంపేట, [illegible] పల్లెపాడు, కొమ్మి. కావలి: సిరిపురం, కొత్తపల్లి, తాళ్లపాళెం. జలదంకి: కేశవరం, వేముంవారి. బోగోలు: ఉమామహేశ్వరపురం, అల్లిమడుగు, కోవూరు: మోదేగుంట, గంగవరం. కొండాపురం: కమ్మవారిపాళెం, నాయుడుపాళెం, పిడిలిపేట.

విడవలూరు: దండిగుంట, రామతీర్థం దగదర్తి: చౌటపుత్తేడు, పెదపుత్తేడు, ఉలవపల్లి, అల్లూరు: గ్రద్దగుంట, గోగులపల్లి వెస్ట్, ఇస్కపల్లి రెడ్డిపాళెం: కొన్నవారి, నాగమాంబపురం. సంగం: వెంగారెడ్డిపాళెం, జంగాలకండ్రిగ, అన్నారెడ్డిపాళెం

నెల్లూరు డివిజన్

ఆత్మకూరు: మురగళ్ళ, కరటంపాడు వాశిలి. రావులకొల్లు: అనుమసముద్రంపేట: వేల్పులగుంట: కప్పూరుపాడు, అనుమసముద్రం. అనంతసాగరం: లింగంగుంట, గౌరవరం, ఉప్పలపాడు. ఇందుకూరుపేట: కొత్తూరు, చింతోపు, రాముడుపాళెం, ముదివర్తిపాళెం, తోటపల్లి గూడూరు: వెంకన్నపాళెం, పోట్లపూడి, మాచెర్లవారిపాళెం. నెల్లూరు: కాకుపల్లి బిట్-1, కనుపర్తిపాడు, పెద్దచెరుకూరు, [illegible] పాళెం, కొత్తవెల్లంటి, వెంకటాచలం: కొండాలపాడు, సర్వేపల్లి బిట్ 2; రావిపర్తి పాళెం, ముత్తుకూరు: దమ్మాయపాళెం మోపూరు, వరగలి, సర్వేపల్లి బిట్-1 పొదలకూరు: నావూరుపల్లి, బత్తులపాళెం, తోడేరు, మహుపూరు, విరువూరు చేజర్ల: యనమాల, గొల్లపల్లి, ఓబులాయపల్లి, కలువాయి: మాదిన్నగారిపల్లి, [illegible] పల్లి, తెలుగురాయపురం, రాపూరు: కమ్మరగుంట, సిద్దవరం, గిలకపాడు

గూడూరు డివిజన్

సైదాపురం: కొమ్మిపాడు, దాసుసాగరం, అనంతమడుగు, [illegible] గూడూరు: అయ్యవారిపాళెం, కొమ్మ [illegible] చెన్నూరు, [illegible]

—కొరవ 13 వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు
విహార్వకుడు

గవర్నరు రాక

గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషి 28 తేది ఉదయం వచ్చారు. వెల్లూరులో సీ.ఎ పథకం శంకుస్థాపన, సొసైటీ, ప్రాథమిక పారశాలల భవన ప్రారంభో త్సవాలలో పాల్గొన్నారు. తర్వాత మర్రిపాడు మండలం కృష్ణాపురంలో కేంద్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్న ప్రతిష్ఠాకరమైన నవోదయ స్కూలుకు శంకుస్థాపన చేశారు. ఈ స్కూలు మండాడు నుంచి స్థలం సేకరణ, తాత్కాలిక భవన నిర్మాణం, ప్రారంభోత్సవ కార్యక్రమం తదితరాలన్నీ ఎమ్మెల్యే శ్రీ రాజమోహనరెడ్డి వ్యక్తిగత కృషితో జరిగిపోతున్నాయి. చేతి నిలువుగూడా దాగానే వదిలించిట. గండి పాలెంలో ఒక రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు, పెండింగకూడా తరయగిరికి తరలించాలా అన్న విషయాన్ని ప్రస్తావిన చేసిరే, రాజమోహనరెడ్డి పనివిధి పార్థకత చేకూర్చే పెట్టే సంస్థ ఇది.

సాయంత్రం వెల్లూరులో గిరిజనుల సభ, ఖాసిం రత్న, పందిరమ్మ రూపవాణి కార్యక్రమాలలో పాల్గొనవలసివుంది.

శీనయ్య నెలూరు పర్యటన వాయిదా

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి నెల్లూరు జిల్లా పర్యటన వాయిదా పడింది. 6 తేది వరుసగా అన్ని ప్రధాన మండల కేంద్రాలలో ఆయన పర్యటించవలసింది. పర్యటనా కార్యక్రమం ప్రకటించారు కూడా. అయితే పంచాయతి ఎన్నికలు ప్రారంభం కావడంవల్ల ఈ సభలు వాయిదా వేస్తు



నవోదయ పాఠశాల ప్రవేశ పరీక్షలో ఎంపికైన శాంతినికేతన్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థిని

కిరణ్మయి

మరియు మా పాఠశాలనుండి శిక్షణ పొందిన 9 మంది విద్యార్థులలో 4 గురు ఎంపికైనారు. మే నెల 15వ తేది జరుగబోవు ప్రవేశ పరీక్షకు శిక్షణకోరు విద్యార్థులకు మా పాఠశాలలో Screening Test జరిపిన పిదప శిక్షణ మార్చినెలలో ప్రారంభించబడును. సీటు రిజర్వు కొఱకు వివరములకు సంప్రదించండి.

శాంతినికేతన్ ఇంగ్లీషు మీడియం స్కూలు

మిలిటరీ కాలనీ, నెల్లూరు-4 ఫోను : 7378, 3387

• అశ్రుతర్పణం •



నాకు అత్యంత ప్రియమైన నా మేనల్లుడు, నా శ్రేయోభిలాషి

ప్రసాద్‌రెడ్డి

(పొన్నలూరు చంద్రప్రసాద్ రెడ్డి-విడవలూరు)

అకస్మాత్తుగా, చిన్న వయస్సులోనే మమ్ము దుఃఖసాగరమున ముంచి స్వర్గస్తుడైనాడు

వారి స్మృతికి మా అశ్రుతర్పణం.

విజయులు రెడ్డి-ఇస్కపాళెం



వెంకటగిరి పాదయాత్రలో జనార్ధనరెడ్డి బృందం. ఎడమనుండి వరుసగా: గౌస్‌మొహిద్దీన్, జె. కె. రెడ్డి, నెలికం శంకరరెడ్డి, జనార్ధనరెడ్డి, దేవకుమారరెడ్డి, చివర్న పనస పెంచలయ్య. కుడిపైవు చిత్రం: చెన్నసముద్రం గ్రామంలో సులకమంచంపైన ఆసీనులై హరిజనులగోడు వింటున్న జనార్ధనరెడ్డి, ప్రక్కన పిల్లి పుల్లారెడ్డి.

పెదయాచసముద్రం భూముల దురాక్రమణకుకుట్ర!

"దారి డొంకలు
లేని పూళ్లన్నా
మన పల్లె కొంపలు
దమ్మిడీకి పనికిరావన్నా"

-అని అర్థ శతాబ్దానికి ముందు పాట రూపంలో చిత్రించబడిన మన గ్రామాల పరిస్థితి ఈనాటికీ అట్లనేవుంది. అన్ని గ్రామాలు కాకపోయినా వెంకటగిరి పగ్గెరా మెట్ట ప్రాంతాల పల్లెటూళ్లు ఇంకా ప్రపంచంతో సంబంధం లేకుండా దిక్కు మొక్కు లేకుండా పడివున్నాయి. అనాటి పై పాట ఈనాటికీ ప్రాణంతోనే వుంది; దానికి కాల దోషం పట్టలేదు.

మొన్న మాజీ రెవెన్యూ మంత్రి జనార్ధనరెడ్డి వెంకటగిరి తాలూకాలోని పది హేను పల్లెలను పాదయాత్రద్వారా పర్యటించి ప్రజలను పలుకరించినప్పుడు సర్వే సర్వత్రా ముక్తకంఠంతో వినిపించిన ప్రధాన కోర్కె- "మాకు రోడ్డు కావాలి!"

> **పాదయాత్రలో జనార్ధనరెడ్డికి హరిజనుల గోడు**

అనేదే. దాదాపు మూడు దశాబ్దాల పంచాయతీ రాజ్యంలో, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు ప్రజా ప్రతినిధులుగా ఎందరో చెలామణీ అయిన ఆ తాలూకాలో, ఏపార్టీ అధికారానికివస్తే ఆ నాయకుడికి గొడుగుపట్టే ప్రభువులున్న ఆ ప్రాంతంలో మట్టి రోడ్డుకూడా నోచుకోని పల్లెలున్నాయంటే ఏమనుకోవాలి: ఆ తాలూకాకు పట్టిన శని వదలలేదనుకోవాలి.

పెదయాచసముద్రం హరిజనులు నాగోలుకు వచ్చి తమ గ్రామం సందర్శించవలసిందిగా పట్టుపట్టారు; గంట పడకొండు; మాడు మాడిపోయే ఎండ; దారిలేదు. ముళ్లు, పొదలు, రాళ్లు, బురద- నరకప్రాయంగావున్న ఆ దారిన రెండు మైళ్లు నడిచివెళ్లారు జనార్ధనరెడ్డి. ఒక నులకమంచం వేసి ఆత్మీయంగా ఆప్యాయంగా ఆసీనులను

—తరువ 7 వ పేజీలో

న్నట్లు శ్రీనివాసులురెడ్డి 25 తేది పత్రికలవారితో చెప్పారు. తదుపరి తేదీలు తర్వాత ప్రకటిస్తారట.

కోట గొడ్డుపోయిందా?

ఇటు చంద్రశేఖరరెడ్డి, అటు శ్రీనివాసులురెడ్డి కుమారులు పోటీకి సిద్ధమై గ్రామంలో వుద్రిక్త వాతావరణం ఏర్పడగా, ప్రజల కోర్కెపై తన సోదర ద్వయం సమ్మతితో సర్‌పంచ్‌గా నిలబడుటకు తాను సమ్మతించాననీ: తనకు చంద్రశేఖరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి - ఇద్దరూ అన్నలేనని, ఇద్దరూ సమానమేనని, తాను ఎవరికీ ఏ వర్గానికీ అనుబంధితుణ్ణి కానని శ్రీ నల్లపరెడ్డి సుబ్బారెడ్డి ప్రకటిస్తున్నారు.

సుబ్బారెడ్డి మంచివాడు; కాదనం. కాని కోట పంచాయతీ శాశ్వతంగా నల్లపరెడ్డివారి దేవిడిలో వుండవలసిందేనా: ఆ పదవిని అధిష్ఠించడానికి, ఆశించడానికి అంత పెద్దవూళ్ళో అర్హులైన వ్యక్తి ఎవ్వరూ లేరా: కోట అంతగా గొడ్డుబోయిందా: వాళ్ళు తమ కీలుబొమ్మ యినా మరొకరిని పెడితే తమకే ఎంత గౌరవంగా వుంటుంది:

స్వాతంత్ర్యం తర్వాత ప్రజలతో భయము, బానిస మనస్తత్వం పెచ్చు పెరిగిపోయినట్లున్నాయి.

మరణాలు

పిడపలూరు కాలేజి దాత స్వర్గీయ పొన్నలూరు రామచంద్రారెడ్డి పెద్ద కుమారుడు, లియో ఫైనాన్స్ అనే సంస్థను నెలకొల్పి మద్రాసులో వుంటున్న సహృదయుడు శ్రీ చంద్రప్రసాదరెడ్డి (44) లివర్ వ్యాధితో 21 తేది హఠాత్తుగా మరణించాడు. ఆయనకు భార్య ఒక కొడుకు, ఒక కుమార్తె వున్నారు. ఆయన తమ్ముడు డాక్టరు శ్రీనివాసులురెడ్డి 'అపోలో'లో ఇ. ఎన్. టి. స్పెషలిస్టుగా వున్నారు.

x x x

విద్యానగర్ కాలేజిమేనేజరు శ్రీ కె.రామకృష్ణారెడ్డి తండ్రి శ్రీ కాటంరెడ్డి రామరెడ్డి (82) తురిమెర్లలో 17 తేది కాలధర్మం చెందారు. ఆయనకు భార్య, నల్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

x x x

తలమంచి మాజీ సర్పంచ్ స్వర్గీయ వేగూరు వెంకటసుబ్బానాయుడు కుమారుడు, 'ఆంధ్రాబ్యాంకు' ఆఫీసరుగా చీరాలలో పనిచేస్తున్న భవాని శంకర్ (38) 24 తేది ఆఫీసులో పనిచేస్తూ గుండెపోటు వచ్చి తలవాల్చేశాడట. పాపం, చిన్న వయస్సు; భార్య, చిన్నపిల్లలు: ఇటువంటి చావులు మనసును వికలం చేస్తాయి.

x x x

కావలి ఉపాధ్యాయ పెదరేషన్ నాయకుడు శ్రీ పూండ్ల రమణారెడ్డి (65) 11

—తరువ 7 వ పేజీలో

మధ్యంతర ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

నెల్లపల్లి శ్రీనివాసులు [illegible] సిగ్గు [illegible] నారిపడి మిగిలిపోయారు. ఆయన ప్రజా [illegible] ప్రభుత్వంపైన. అటు ప్రజలలో పెద్దగా [illegible]. [illegible] చేసిన ఆరోపణలే పదే పదే చేస్తూ పోతుండడంతో ప్రజలలో ఆసక్తి సన్నగిల్లుతూంది.

[illegible] ఉప ఎన్నికలో కాంగ్రెసు టికెట్టుకూడా ఆయన్ని నిరుత్సాహ పర చింది. ఇంకొక ప్రక్క శివయ్య సేన నాయకులలోకూడా లుకలుకలు ప్రారంభ మైనాయి. కర్తవ్యం నాగభూషణం [illegible] తప్పుకొంటున్నారు. ఎన్టీఆర్ వ్యక్తిపూజను ప్రేరేపిస్తున్నారని ఆయన్ని వ్యతిరేకిస్తుంటే, శివయ్య ఆయన్ని మించి పోతున్నారని, అందువల్ల దూరంకావడమే మేలని నాగభూషణం అంటున్నారు. శ్రీని వాసులురెడ్డి కాంగ్రెసు వారలకు దగ్గర కావడం, రాజీవ్‌గాంధీతో తీయించుకున్న ఫోటోలను ఘనంగా ప్రదర్శించుకోవడం రాజగోపాలరెడ్డికి గిట్టడంలేదు.

ఒక ప్రవాహం లాగా ఎమ్మెల్యేలు తన దగ్గరకు వస్తారని శ్రీనివాసులురెడ్డి చెప్తుండిన మాటలు. వట్టివికావడంతో ఆయన వెనుక చేరినస్వజనం కూడాపునరాలోచ నలోపడ్డారు. కృష్ణ, నాగేశ్వరరావు వంటి

నేతల ప్రచారం [illegible] జారుతున్నాయి. [illegible] ఎన్టీఆర్‌, సందడిస్తూ సృష్టి స్తిరత్వ రాజకీయాలలో శ్రీనివాసులు [illegible] ఆస్తిత్వం అనుమానాస్పదమే. అటువంటి అవకాశం [illegible] పారలో నూతన [illegible] లేదు.

◻ ◻ ◻

కోట్లతిట్లు, శివయ్య సేనలంటూ ఎన్టీ ఆర్‌ను ఎక్కువగా కలవర పడుతున్న విషయం. ఆర్థిక పరిస్థితి. రాష్ట్రం దివాలా తీసిందన్న సంగతి ఎంత జాగ్రత్త పడి నప్పటికీ బహిర్గతమైపోయింది. ఈ నెలలో ప్రభుత్వోద్యోగుల జీతాలలో 10శాతంకోత విధించాలని తలపెట్టారు. తప్పరేగిపోద్దని మానుకున్నారు. పింఛన్లువని చేయడానికి చెల్లిగవ్వ మిఱ్ఱులేదు. బొక్కసం ఖాళీ అయిపోయింది. విద్యుత్ కోతవల్ల పరిశ్ర మలు మూతపడిపోయాయి. తప్పులిరంగా పన్నుల వసూలు పడిపోయింది. రాబడి తగ్గింది. ఇప్పుడు పరిశ్రమలు తెరవా లంటే కరెంటివ్వాలి; కరెంటివ్వడానికి. థర్మల్ స్టేషన్లు, హైడ్రో స్టేషన్లకు మర మ్మత్తులు చేయాలి. అందుకుడబ్బుకావాలి. అదేలేదు. అందువల్ల మళ్లీ పతనం. విష వలయంలో కూరుకుపోయింది ఆర్థికవ్యవస్థ. ప్రజల దృష్టిని మళ్ళించడానికి పంచాయితీ ఎన్నికలు ప్రకటించారు. కానీ అదెంతో కాలం ఫలితమివ్వదు. ఎక్కడివక్కడ నిల్చిపోయిన అభివృద్ధి పనులు ప్రజల దృష్టినుంచి తప్పించుకోలేవు. పరిస్థితి ఇట్లే కొనసాగితే సబ్సిడీ బియ్యంకూడా ప్రమాదంలో పడుతుంది. ఆ దిక్కు నసు [illegible] ఎన్టీఆర్ మధ్యం తర ఎన్నికలు ప్రకటించినా ఆశ్చర్యం లేదని పరిశీలకుల ఊహ.

ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపచేయ డానికి ప్రభుత్వ స్థాయిలో గట్టి ప్రయ త్నమేదీ జరగడంలేదు. [illegible] తిరుగు తాం, గుడిసెలలో కాపురముంటామనే ఉద్రేకపు ప్రసంగాలు తప్ప, ఆచరణా త్మక పథకాలు, పరిశీలనలోకి రావడం లేదు. తెలుగుదేశానికి ఓట్లేసిన పాపానికి ప్రజలంతా ప్రాయశ్చిత్తం చేసుకోవలసిన రోజు దగ్గరలోనే వుంది.

కులు [illegible] అన్నారు. [illegible] దండిగా వుద్దేశం.

శ్రీకాళహస్తిలో [illegible] ప్రతి [illegible] ఇప్పుడు [illegible] పెట్టుకున్నవి [illegible] జనార్దనరెడ్డి [illegible] సాధి. [illegible] 1982 డిసెంబర్ [illegible] విస్మరించి [illegible] సేవ చేసి [illegible] అని [illegible] వ్యక్తం చేస్తున్నారు. [illegible] గ్రామీణ [illegible] సమస్యలు [illegible] రటు; కాని ఏ 'పెంతో'లోను [illegible] [illegible] సౌకర్యం కల్పించవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

"నేను ఓట్లకోసం రాలేదు; ప్రజల యోగక్షేమాలు స్వయంగా తెలిసికోడానికి వచ్చాను" అని జనార్దనరెడ్డి ప్రతిచోటా చెప్పారు. —మా ప్ర

జిల్లా వార్తలు

(5 వ పేజీ తరువాయి)

వచ్చిపూశారని, అత్యవసర మందులు అయినే ప్రిస్క్రిప్షన్‌ఇస్తే, ఇదే విద్యార్థులు తెద్చారని, చికిత్స జరుగుతున్న సమయం లోనే ఆమె ప్రాణాలు విడిచిందని చెప్తు న్నాడు.

మొత్తంమీద ఈ సంఘటన వివాదా స్పదంగా మారింది. ఇక్క కావలి ఆస్పత్రికాదు. నెల్లూరు హెడ్ క్వార్టర్స్‌లోకూడా ఇటువంటి సంఘర్ష లలో విమర్శలు వస్తూవున్నాయి. కావలి సంఘటనలో ఆ డాక్టర్ తప్పు వున్నదీ లేనిదీ మేము నిర్ధారించి చెప్పలేము కాని, కొన్ని సార్లు డాక్టర్ల అలసత్వంవల్లనే అమా యకుల ప్రాణాలు పోవడం వాస్తవమని మాత్రం చెప్పగలం. విద్యార్థులు ఆరోపణ చేస్తే, వాటి లేనిపోని దురుద్దేశాలు అంట గట్టడం కంటే, డాక్టర్లతమ ప్రవర్తనపై, వారి నిర్వాహణలో చిత్తశుద్ధిపైన ఆత్మ పరి శీలన చేసుకోవడం అవసరం.

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

లేది దివంగతులైనారు.

◻ ◻ ◻

కావలి పంచాయితీగా వున్న ప్పటినుండి మునిసిపాలిటీ అయిన తర్వాతకూడా చని పోయే క్షణంవరకు గుమాస్తాగా పనిచేస్తుం డిన షేక్ మీరామొహిద్దీన్ (57) 28 తేది గుండెపోటుతో మరణించాడట.

ఇవేమి గుండెలో, ఇవేమి పోట్లో భయంకరంగానే వుంటున్నాయి!

బందిపోట్లు దొరకలేదు

వెంకటగిరి, కీర్తంపాడు, దుత్తలూరు వగైరా లోపికీలు, పూరకాలకు సంబంధిం చిన బందిపోట్లు ఇంతవరకు దొరకలేదు సరిగదా; 20 తేది రాత్రి మనుబోలు సమీపం కాగితాలపూరువద్ద తోటలోవున్న కె. సత్యనారాయణరాజు ఇల్లు పట్టిది చారు; అయితే ప్రక్కనున్న కాలనీవాసులు పోగయ్యేసరికి పారిపోయారట. దొంగ తనాలు ఎక్కువగానే వున్నాయి.

పోలీస్ ప్రభువులు పరారీ [illegible] గిస్తున్నారు!

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు	19.00 అ.
సర్వేపల్లి రిజర్వాయరు	4.[illegible] అ.
నెల్లూరు చెరువు	1[illegible].[illegible] అ.

